సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 28 డిసెంబర్ 2023 : పేజీలు 8

## ప్రజల నుంచి వచ్చిన

# దరఖాస్తులన్నీ స్వీకరించాలి..

▶▶ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి ▶▶ ప్రజాపాలనపై ఎమ్మెల్యే గాంధీ సమీక్ష






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ :

ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తుల స్వీకరణలో అధికారులు జాగ్రత్తగా పని చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు.మంగళవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన– ఆరు గ్యారంటీల అమలుపై జీహెచ్ఎంసీ సిబ్బంది ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ, రాజేంద్రనగర్ ఆర్డీఓ మల్లయ్య,రంగారెడ్డి డిఎండబ్ల్యుఓ అధికారి నవీన్ రెడ్డి,, స్పెషల్ ఆఫీసర్లు కోటేశ్వరరావు , వాణీశ్రీ , ఉప కమిషనర్లు రజినీకాంత్,వంశీ కృష్ణ కార్పొ రేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిదిలోని ప్రతి డివిజన్‌లో 4కేంద్రాల చొప్పున 7 డివిజన్లకు కలిపి 28 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మిగతా 3లో

## నత్తనడకగా

# రోడ్డు విస్తరణ పనులు

▶▶ ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బంది పడుతున్న ప్రజలు ▶▶ హయత్ నగర్ డిపో-1,-2లకు వెళ్లే ప్రాంతం కావడంతో సమస్య రెట్టింపు ▶▶ అంబులెన్స్ వెళ్లేందుకు కూడా అవస్థలు ▶▶ ప్రజా సమస్యలు పట్టని అధికారులు..! ▶▶ పనులు ముమ్మరం చేయాలని కోరుతున్న ప్రజలు, ప్రయాణికులు




హయత్ నగర్ మేజర్ న్యూస్:

ఎల్బీనగర్ నియోజ కవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ల మధ్య నుంచి ఉన్న విజయవాడ హైవే విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వేలాది వాహనాలు రవాణా కొనసాగిస్తుంటాయి. ప్రస్తుతం హయత్ నగర్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు కొన సాగుతుండగా, ఆయా పనులు ముందుకు సాగడం లేదు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు ప్రారంభమైన ఈ పనులు ఇప్పటికి కూడా పూర్తి కాలేదు. మరోవైపు రోజూ ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మిగతా 3లో

# చేనేత చల్లని అమ్మ ఒడి

-మేయర్ నీలా గోపాల్ రెడ్డి -కొలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్ వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్ హ్యాండ్ లూమ్ వస్త్ర ప్రదర్శన ఆరంభం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిజాంపేట లోని కొలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటైన కృ ఎతి వీవ్స్ అండ్ క్రాఫ్ట్స హ్యాండ్ లూమ్ వస్త్ర ప్రదర్శన నిజాం పేట మేయర్ నీలా గోపాల్ రెడ్డి తో పాటు టాలీవుడ్ నేపథ్య గాయని గాయత్రీ వేదాంతంలు కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా మేయర్ నీలా గోపల్ , గాయత్రీలు ఇక్కడి హాలులో కొలు వుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలు సుకుంటూ కలవడిగా తిరిగారు. మిగతా 3లో

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎల్.బి.నగర్ జోనల్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఆరు పథకాల్లో బాగంగా మహాలక్ష్మి, గృాహజ్యోతి, రైతుభరోసా, యువ వికాసం, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం తెల్ల రేషన్ కార్డు ఉన్న వారు, లేనివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అర్హులైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు



బొగ్గారపు దయానంద్ గుప్తా, ఎగ్గే మల్లేశం, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, నాయకోటి పవన్ కుమార్, రంగ నరసింహా గుప్త, చింతల అరుణ సురేందర్ యాదవ్, లచ్చిరెడ్డి, జీవన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సుజాత నాయక్, జీ.హెచ్.ఎం.సీ.అధికారులు తదితరులు పాల్గొన్నారు. మిగతా 3లో

## మౌలిక వసతులతో పాటు అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూనే, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హుల దరికి చేర్చేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆహ్వానం పలకడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ప్రజలకు మౌళిక వసతుల కల్పనలో, సంక్షేమ పథకాల అమలులో కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రతీ ఇంటికి చేరేలా కృషి చేయాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రతీ ఇంటికి చేరేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషి చేయాలనీ, రాజకీయాలకు కులమతాలకు అతీతంగా ఈ సంక్షేమ పథకాలు అందించాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు వాసు, సాంబశివరావు, రవీందర్ బాబు, రాజేందర్ బాబు, వీరయ్య, జనార్ధన్ లు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, అధికార ప్రతినిధి మరికంటి భవాని రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, రానున్న రోజుల్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా కృషి చేయాలని నాయకులకు నర్సారెడ్డి భూపతిరెడ్డి పిలుపునిచ్చారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



గాజులరామారం మేజర్ న్యూస్ :125 - గాజుల రామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ సత్యనారాయణ స్వామి 27వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఆలయ ధర్మకర్త వెంకట సుబ్బయ్య యాదవ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ సత్యనారాయణ స్వామిని పూజించడం ద్వారా జీవితంలోని కష్టాలు తొలగి సర్వ సుఖాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అద్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, వుప్పాల భాస్కర్, ఎత్తరి మారయ్య, అద్యక్షులు యాదగిరి యాదవ్, నాయకులు పి.శ్రీనివాస్, ధని సింగ్, నాగరాజ్ గౌడ్, కే.చంద్ర శేఖర్ రావు, రాజేశ్వర్ రావు, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

### శబరిగిరీశుడి దర్శనానికి పయనం



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ శ్రీహనుమాన్ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వాములఇరుముడి కార్యక్రమం వైభవంగా జరిగింది. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ శ్రీహనుమాన్ దేవాలయంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అయ్యప్ప స్వాములతో కలిసి పూజలు చేశారు. అయ్యప్ప నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.

## సివిల్ సప్లయ్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డి.ఎస్.చౌహాన్‌ను శుభకాంక్షలు తెలిపిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ బుధవారం జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్,సభ్యులు బి. శంకర్‌లతోకల్సి పౌర సరఫరాల శాఖ కమీషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి.ఎస్.చౌహాన్ ఆధ్వర్యంలో పౌర సరఫరాల శాఖ మరింత సమర్ధవంతంగా బాధ్యతాయుతంగా పనిచేస్తుందని ఆయన ఆకాంక్షించారు.

## తుక్కుగూడ మున్సిపాలిటీ సాధారణ సమావేశం

### 5 కోట్ల రూపాయలతో వివిధ పనులకు సభ్యుల ఆమోదం

మహేశ్వరం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): పురపాలక సంఘం సాధారణ సమావేశం బుధవారం చైర్ పర్సన్ కాంటేకార్ మధు మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి సమావేశములో తుక్కుగూడ పురపాలక సంఘంలో ప్రజల అవసరాల నిమిత్తము డ్రైనేజీలు, సి.సి రోడ్లు వేయుటకు గాను వివిధ వార్డులలో రూ 4.60 కోట్లు తో మున్సిపల్ సాధారణ నిధులు పనులు చేపట్టుటకు, కార్యాలయ నిర్వాహణ నిమిత్తము 41.00 లక్షల తో మున్సిపల్ సాధారణ నిధులు మొత్తము కలిపి రూ. 5.01 కోట్లు పనులు చేపట్టుటకు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు.

## చోరికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన సుల్తాన్‌బజార్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 19వ తేదిన అర్ధరాత్రి నడుచుకుంటూ వెళ్ళుతున్న వ్యక్తిని ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి,అతనివద్దనుంచి సెల్‌ఫోన్,సిల్వర్ బ్రాస్‌లెట్‌తోపాటు రూ.4000ల నగదును లాక్కెళ్ళి పరారయిన ఇద్దరిని అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించడం జరిగిందని సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కొత్తపల్లి ముత్తు తెలిపారు. ఇందులో ఓ మైనర్ బాలుడు కావడంతో అతన్ని జువైనల్ హోమ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ బస్‌స్టాప్‌నుంచి నడుచుకుంటూ వెళ్ళుతున్న నారాయణపేట్‌కు చెందిన నరేష్ అనే వ్యక్తిని నిందితుడు మహ్మద్ ఫెరోజ్,అనిల్,మరో 16సంవత్సరాల మైనర్ బాలుడుకల్సి మోటార్ సైకిల్‌మీద వచ్చి,నరేష్‌ను అడ్డగించి, అతనివద్దగల సెల్‌ఫోన్,చేతి సిల్వర్ బ్రాస్‌లెట్‌తోపాటు రూ.4వేల నగదును తస్కరించి పరారి అయినట్లు ఆయన చెప్పారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ పోలీసులు రంగంలోకి దిగి,చోరికి పాల్పడిన నిందితుడలను ఇసామియాబజార్ ప్రాంతంలో మహ్మద్ ఫెరోజ్‌ను అదుపులోకి జైలుకు పంపి,మైనర్ బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలించడం జరిగిందని,బాధితుడివద్దనుంచి కాసేసిన అన్ని వస్తువులను రికవరిచేసి, బాధితుడికి అందజేయడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు తెలిపారు.

## అభయ హస్తం ఫలాలను అర్హులైన లబ్దిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి-ఉస్మాన్ మహ్మద్ ఆల్ హాజ్రీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు పరుస్తున్న అభయ హస్తంకు సంబంధించి నిర్వహించే ప్రజా పాలన ఆరు గ్యారంటీ పథకాలకు ఈనెల 28వ నుంచి జనవరి,6వ తేదివరకు దరఖాస్తు పత్రాల పంపిణీ,స్వీకరణ కార్యక్రమం ఉంటుందని, ఈ అవకాశాన్ని అర్హులైన వారందరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ ఉస్మాన్ మహ్మద్ ఆల్ హాజ్రీ కోరారు. బుధవారం కార్వాన్ తాళ్ళగడ్డలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉస్మాన్ మహ్మద్ ఆల్ హాజ్రీ మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గంకు చెందిన అర్హులైన లబ్దిదారులు ఐదు గ్యారంటీ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకంలో లబ్ది చేకూరుస్తామన్న వారి మాటలు నమ్మవద్దని,ఏవరికి ఏలాంటి డబ్బులు ఇవ్వవద్దని,నేరుగా సంబంధిత బస్తీ కమ్యూనిటీహాళ్ళవద్దకే సంబంధిత అధికారులు వస్తారని,వారివద్దనుంచి నేరుగా దరఖాస్తు ఫారాన్ని తీసుకుని,వాటిని పూర్తిచేసి,జనవరి 6వ తేదిలోగా సమర్పించాలని, దరఖాస్తుకు తగిన రసీదుకూడ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు శోభా పాండే,దుర్గా ప్రసాద్,జగన్ గౌడ్,వినోద్ చౌగ్లే,పర్వేజ్ షేఖ్,రషీద్,అంజద్ ఖాన్,కావూరి వెంకటేష్,అబ్దుల్ హఫీజ్,ఆజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా వైద్య ఆరోగ్య బృందంతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ఆధ్యక్షతన బుధవారం తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా కో-ఆర్డినేటింగ్ కమిటీతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు వైద్య నిపుణులు,ఆర్.ఎం.లు,నర్సింగ్ సిబ్బంది, హెల్త్ ఇన్‌స్పెక్టర్లులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా కొవిడ్-19కి సంబంధించి చర్చించారు. ఉస్మానియా ఆసుపత్రికి వైద్యంకోసం వచ్చే రోగులు వ్యాధి తీవ్ర స్థాయికి చేరే సమయంలో,వారిని చికిత్స చేసిన తర్వాత కొవిడ్ పరీక్షలు నిర్వహించిన తర్వాత పాజిటివ్‌గా రిపోర్టు వస్తున్నట్లు, ఏవరుకూడ భయాందోళనకు గురికావద్దని,ఉస్మానియా ఆసుపత్రిలో కొవిడ్ నియమ నిబంధనలను పూర్తిగా కట్టుదిట్టం చేశామని,రోగుల సంబంధితులుకూడ ఆసుపత్రి వైద్య సిబ్బందికి పూర్తిగా సహకరించాలని డా. బి. నాగేందర్ కోరారు.

# నత్తనడకగా రోడ్డు విస్తరణ పనులు



**మొదటిపేజీ తరువాయి...** నిత్యం వేలాది వాహనాల రాకపోకలు..జాతీయ రహదారి కావడంతో హయత్ నగర్ ప్రాంతం నుంచి ఉన్న విజయవాడ హైవేపై ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి, స్థానికులు ఇలా.. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రస్తుతం ఈ రహదారి విస్తరణ పనులు చేపట్టడంతో ఆయా వాహనాలకు రాకపోకలు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ట్రావెల్స్ బస్సులు, ఇతర వాహనాలు ఈ హైవేపై ఎక్కువగా రవాణాను కొనసాగిస్తుంటాయి. ప్రస్తుతం విస్తరణ పనులతో రోడ్డు నిలిపివేసి, పక్కన మరో మార్గం ఏర్పాటు చేసినా, ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. ముఖ్యంగా ఒక్క కంటైనర్ వాహనం ఈ రోడ్డు ఎక్కితే దారిపొడవునా ట్రా★ఫికర్★ చేయాల్సిందే.

హయత్ నగర్ బస్ డిపో-1, డిపో-2 అవస్థలు

హయత్ నగర్ బస్ డిపో-1, -2లు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయకపోవడంతో బస్సులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాయనే చెప్పవచ్చు. ఈ మధ్య ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత ప్రయాణంతో బస్సులు ఫుల్గా వెళ్తుండగా, బస్సులు డిపో నుంచి సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అసలే బస్సులు ఫుల్గా ఉంటుండగా, ఇప్పుడు ట్రాఫిక్ సమస్యతో మరింత ఆలస్యమవుతుందని ప్రయాణికులు చెబుతున్నారు. విస్తరణ పనుల నేపథ్యంలో పక్కనే రోడ్డు ఏర్పాటు చేయగా, రద్దీగా ఉండడంతో అంబులెన్సు వెళ్లేందుకు కూడా అవస్థలు పడుతున్నారు. కాగా, ఈ రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి విస్తరణ పనులు ముమ్మరం చేయాలని చెబుతున్నారు. రోజూ వేలాదిగా వాహనాలు రాకపోకలు, ప్రయాణికులు, వాహనాల రద్దీని దృూఎష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** సమావేశంలో పాల్గొన్న అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని అమలు చేయడంలో భాగంగా బుధవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ఆరు పథకాలకు సంబంధించి అమలు చేసే విధానం గురించి సమావేశం నిర్వహించారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలోని ప్రతి వార్డుకు నాలుగు లొకేషన్ లను ఏర్పాటు చేసి ఒక్కొక్క లొకేషన్లో ఒక టీం లీడర్ మరియు ఒక సభ్యుడిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రతి లొకేషన్ లో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేస్తామని రెండు కౌంటర్లు మహిళల కోసం ఒక కౌంటర్ జనరల్ మరొక కౌంటర్ ఇతర అభ్యర్ధనలు స్వీకరించడానికి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి సెంటర్ వద్ద మంచినీరు, టెంట్లు, సౌండ్ సిస్టం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఫెడరేషన్ సభ్యులు ఒకరోజు ముందుగానే దరఖాస్తులను షెడ్యూల్ ప్రకారం ఆ కాలనీ సభ్యులకు అందజేస్తారని కౌంటర్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సజావుగా నడపడానికి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ అధికారులను ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగారవు దయానంద్ గుప్తా, ఎగ్గే మల్లేశం, కార్పొరేటర్లు కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, నాయకోటి పవన్ కుమార్, రంగ నరసింహా గుప్త, చింతల అరుణ సురేందర్ యాదవ్, లచ్చిరెడ్డి, జీవన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సుజాత నాయక్, అడిషనల్ కమిషనర్ సి. చంద్రకాంత్ రెడ్డి, ఉప కమిషనర్ రవికుమార్ పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమాన్ని అమలు చేయడంలో భాగంగా గురువారం నుంచి ప్రారంభం కానున్న ఆరు గ్యారెంటీలను అమలు చేసే క్రమంలో దరఖాస్తులను స్వీకరించడానికి ఎల్బీనగర్ నియోజకవర్గంలోని 11 డివిజన్లో 44 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క డివిజన్లో 4 కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు మొత్తం 8 మంది సభ్యులు దరఖాస్తులు ఇవ్వడానికి తీసుకోవడానికి అందుబాటులో ఉంటారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలు చేయడంలో భాగంగా మహాలక్ష్మి రైతు భరోసా గృూఎహజ్యోతి ఇందిరమ్మ ఇండ్లు చేయూత వివవికాసం పథకాలకు సంబంధించి గురువారం నుంచి దరఖాస్తులు స్వీకరించిన ఉంది. ఒక్కొక్క డివిజన్లో 4 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయా ప్రాంతాలలో దరఖాస్తులను తీసుకొని వాటిని పూరించి ఆయా కేంద్రాలలో అందజేయాలని జిహెచ్ఎంసి అధికారులు సూచించారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడాలోనూ రాణించాలి

### - హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి







హయత్ నగర్ మేజర్ న్యూస్:విద్యార్థులు విద్యతో పాటు క్రీడాలోనూ రాణించాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం హయత్ నగర్ వార్డ్ డీడ్ స్కూల్ లో 67 ఎస్ఎఫ్జి తెలంగాణ స్టేట్ లెవెల్ అండర్ 17 బాయ్స్, గర్ల్స్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ముందుగా వివిధ పాఠశాలల నుంచి విచ్చేసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడాలోనూ రాణించాలని, క్రీడాలో మరింత ప్రతిభను కనపరిచి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమం మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, పీటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాఘవ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ క్రిష్ణ రెడ్డి, వివిధ పాఠశాలల పీటీలు జగన్ మోహన్, పండు, రంగా రెడ్డి, ధనరాజ్, హరి ప్రసాద్, పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వచ్చిన
# దరఖాస్తులన్నీ స్వీకరించాలి..




**మొదటిపేజీ తరువాయి...** డివిజన్ల వారీగా కౌంటర్లను ఏర్పాటు చేసే ప్రదేశాలను గుర్తించి అధికారులను నియ మించామని, నియామకమైన అన్ని బృూఎందాలు సక్రమంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి డివిజన్ పరిధిలో నాలుగు ప్రాంతాల్లో కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, వార్డు ఆఫీసులు, కమ్యూనిటీ హాళ్లు, మల్టీపర్సస్, ఫంక్షన్హాళ్లు,ఇతర్రతా భవనాల్లో కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధార్కార్డు, రేషన్కార్డు, పాస్ ఫొటోలతో వచ్చి కౌంటర్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళలకు,పురుషులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ,అవసరమైతే జనాభా ప్రాతిపదికన ఎక్కువ జనసాంద్రత ఉన్న చోట మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హమీద్ పటేల్,రాగం నాగేందర్ యాదవ్ , దొడ్ల వెంకటేష్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్,నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,మంజుల రఘునాథ్ రెడ్డి,రోజాదేవి రంగరావు, పూజిత జగదీశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాయిబాబా ఈ కార్యక్రమంలో అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# చేనేత చల్లని అమ్మ ఒడి



**మొదటిపేజీ తరువాయి...** భారతీయ సంస్కృూఎతి లో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని నీలా గోపాల్ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. చేనేత అమ్మ చల్లని ఒడిలా ఆమె వర్ణించారు. నేపథ్య గాయని గాయత్రి మాట్లాడుతూ హ్యాండ్ లుమ్ ఉత్పత్తుల తయారీకి చేనేత కారులు శ్రమ వెల కట్టలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత ను ఆదరించాలని, అప్పుడే చేనేత కారుల కష్టానికి తగ్గా ఫలితం పరోక్షంగా ఇవ్వగలమన్నారు. నిర్వాహకులు యలమంచిలి శ్రీలత మాట్లాడుతూ జనవరి 1వ తేదీ వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 16 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృూఎందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 27): మహేశ్వరం మండలం మనసాన్ పల్లి గ్రామం నుండి గట్టుపల్లి మీదుగా నిర్మిస్తున్న రెండు లైన్ల బీటీ రోడ్డు పనులను వారం మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. రోడ్డు నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించినందుకు స్థానికులు సబితమ్మకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గట్టుపల్లి చెరువును సందర్శించి చెరువు సుందరీకరణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు.ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.నియోజకవర్గములోని పట్టణ ప్రాంతాల్లో గల 11 గొలుసుకట్టు చెరువుల అభివృద్ధి చేపట్టి సత్ఫలితాలు సాధించినట్లు,రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లోను చెరువుల సుందరీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి : కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్ మేజర్ న్యూస్:ప్రజా పాలనా కార్యక్రమం లో భాగంగా బుధవారం ఎల్. బి. నగర్ జోనల్ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో ఎల్. బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఎలక్షన్ హామీలో భాగంగా అతి తక్కువ కాలం లోనే ఆరు గ్యారెంటీల దరఖాస్తులను తీసుకరావడం చాలా సంతోషానీయమన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎలాంటి పథకాలు అమలుపరిచిన వాటికీ వారి మూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల కొరకు నేటి నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు కాలనీల వారీగా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. హయత్ నగర్ వార్డు కార్యాలయంలో 1. సుబ్రమణ్య కాలనీ, 2. కాస్ బాగ్, 3.శుభోదయ కాలనీల దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. అదేవిధంగా రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాల్ లో 1. అరుణోదయ కాలనీ, 2. గౌతమి నగర్, కామల నగర్ కమ్యూనిటీ హాల్ లో 1. స్మృ సాయి నగర్, 2. హై కోర్ట్ కాలనీ, డిఫెన్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో 1. డిఫెన్స్ కాలనీ, 2. బంజారా కాలనీ, 3. ఇన్ఫర్మేషన్ కాలనీలకు సంబంధించి దరఖాస్తు పత్రాలు స్వీకరించనున్నట్లు చెప్పారు.

## అయ్యప్పస్వామి కరుణాకటాక్షాలకోసం దీక్ష : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కలియుగంలో మనిష్యులను ఉద్ధరించడానికి భగవంతుడు ఎన్నో అవతారాలను ధరించాడని, అటువంటి అవతారమే హరిహరసుతుడు అయ్యప్పస్వామి అని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్ లో అయ్యప్ప గురుస్వామి కృాఎష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని మహా వైభవంగా నిర్వహించారు. ఈ పడిపూజకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ శరణంటూ వేడిన ప్రతి ఒక్క భక్తుడిని కాపాడే దైవం హరిహరసతుడు అయ్యప్ప అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంబిపూర్ కృాఎష్ణ, భరత్, సీనియర్ నాయకులు మురళి యాదవ్, రేణు యాదవ్, ఎత్తరి మారయ్య, సిద్ధిక్, ఫిరోజ్, అయ్యప్ప స్వాములు సుబ్బారావు, డి. కృాఎష్ణమూర్తి, స్వాములు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# పాతబస్తీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## క్రిస్మస్ గిఫ్టలను పంపిణీ చేసిన ఓల్డ్ సిటీ చర్చస్ కన్వీనర్ గురగల ఆనందం



చార్మినార్, మేజర్ న్యూస్:పాతబస్తీలోని వివిధ ప్రాంతాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ సిటీ చర్చెస్ కన్వీనర్ బుర్రగల ఆనందం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఎంఐఎం నాయకుడు మహమ్మద్ అనీష్. రెవరెండ్ పాస్టర్ డాక్టర్ కేజే ఉదయ్ రాయ్ భూషణ్. పాస్టర్ బెన్నీ. సాల్మన్ రాజ్. ఆర్. డేవిడ్. బుర్ర గళ్ళ కాలేజ్. దావీదు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహదూర్ వురా, చార్మినార్ నియోజకవర్గాలలో క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకులను ఓల్డ్ సిటీ చర్చస్ కన్వీనర్ గురగల ఆనందం పాస్టర్ బాలరాజ్ కృాఎష్ణ ఫర్ చర్చి మెంబర్స్ సునీత పంపిణీ చేశారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అభయ హస్తం - ఆరు గ్యారంటీల అమలు కోసం నిర్వహించ తలపెట్టిన ప్రజా పాలన కార్యక్రమము లో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు ఈ సంధర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల పేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో అభయ హస్తం - ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారులు రేపటి నుంచి 06-జనవరి-2024 వరకు స్థానిక కార్యాలయాల్లో దరఖాస్తును నింపి సంబంధిత అధికారికి అందజేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు,మహాలక్ష్మి,గృాఎహ జ్యోతి,రైతు భరోసా,చేయూత వంటి పథకాల కోసం పాత రేషన్ కార్డ్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ లను అప్లికేషన్ కి జత చేసి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్లు జాన్ కెన్నెడీ ,లక్ష్మి ,డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి ,ముకుంద రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు,అధికారులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్;

## వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ :వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సహకారంతోనే అభివృాఎద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం 125 - గాజుల రామారం డివిజన్ మహాదేవ వురం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు, పాలక వర్గం సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కాలనీలలో సభ్యులంతా ఒక్క తాటిపై ఉండి పనిచేసినప్పుడు కాలనీ వేగంగా అభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, మహాదేవ వురం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు కే.వెంకట్ రెడ్డి, సలహాదారులు డి. నాగేశ్వర్ రావు, సీహెచ్. రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, ఎం. రంగారావు, ప్రధాన కార్యదర్శి డి. ప్రసాద్ బాబు, పి. రామచంద్రరెడ్డి, ఆర్. ప్రవీణ్ కుమార్, ఈ. ప్రభాకర్ రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు



హయత్ నగర్ మేజర్ న్యూస్;హయత్ నగర్ డివిజన్ పరిధిలో సర్వే నెంబర్.60/2 నుంచి 60/6 మజ్దూర్ ఆర్టీసీ కాలనీలోని స్థానికుల కోసం పార్కు స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం అక్కడకు చేరుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గజ్జి భాస్కర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసి నిర్మాణం చేస్తుండగా పార్కు స్థలాన్ని పరిశీలించి వాటికి సంబంధించిన అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన అధికారులు అక్రమంగా పార్కులో కట్టిన కట్టడాలని తొలగిస్తామని హామీ ఇచ్చారు.

## దత్తాత్రేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సత్యనారాయణరెడ్డి-ఆంజనేయులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃదత్త జయంతిని పురస్కరించుకుని మంగళవారం భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలోగల శ్రీదత్తాత్రేయ విగ్రహానికి ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి,బి. ఆంజనేయులుకల్సి ప్రత్యేకంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గణేష్ జోషి ప్రత్యేకంగా వారికి తీర్థ,ప్రసాదాలు అందజేసి,ఆశీర్వదించారు.

## రోడ్డుపై గుంతలు లేకుండా మరమ్మతులు చేపడతాం

**- హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



హయత్ నగర్ మేజర్ న్యూస్:రోడ్డుపై గుంతలు లేకుండా మరమ్మతులు చేపడతామని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ హయత్ నగర్ లోని వార్డు కార్యాలయం సమీపంలో రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో నీరు నిలిచి ప్రమాదకరంగా మారింది. ఈ విషయాన్ని స్థానికులు కార్పొరేటర్ దృాఎష్టికి తీసుకువెళ్లడంతో బుధవారం ఆయన పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి సమస్య పరిష్కరించాలని సూచించారు.

## మన్సూరాబాద్ ప్రభుత్వ పథకాల దరఖాస్తుల స్వీకరణకు 4 కేంద్రాల ఏర్పాటు

**- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి**

హయత్ నగర్ మేజర్ న్యూస్:తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన గ్యారంటీల పథకాల దరఖాస్తు స్వీకరణకు మన్సూరాబాద్ డివిజన్ లో 4 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి తెలిపారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ 1. చంద్రపురి కాలనీ సంక్షేమ భవనం, 2. జడ్జస్ కాలనీ నందు వార్డు కార్యాలయం, 3. వినాయక నగర్ కాలనీ సంక్షేమ భవనం, హయత్ నగర్, 4. శ్రీ శక్తి భవనం, హాయత్ నగర్ ఎంఆర్వో కార్యాలయ ప్రాంగణంలో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.

## బాలాజీనగర్‌లో అంగరంగా వైభవంగా అయ్యప్ప స్వామి మహమండల పడి పూజ

**▶▶ కమిటి, ప్రధాన పూజారి ప్రసాద్ నంబుద్రిల ఆధ్వర్యంలో మహా మండల పడిపూజ ▶▶ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కార్పోరేటర్ జమాల్‌పూర్ నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, నాయకులు భార్గవరాం**



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాజీనగర్‌లోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటి, ప్రధాన పూజారి ప్రసాద్ నంబుద్రిల ఆధ్వర్యంలో బుదవారం అయ్యప్ప స్వామికి మహ మండల పడి పూజ అంగరంగా వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామిని సహస్రనామాలతో పూజించారు. విఘ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామిలకు 108 నామాలతో పూజించారు. స్వాముల శరణఘోషలు, భక్తి భజన కీర్తనలు, పేటతుల్లి ఆటలతో ఆలయ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఈపడిపూజకు ఆలయ కమిటి చైర్మన్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కార్పోరేటర్ జమాల్‌పూర్ నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, యువ నాయకులు మేకల భార్గవరాం, నాయకులు తదితరులు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈపూజా కార్యక్రమంలో నాయకులు రెడ్డిశెట్టి మహేష్, నర్రి కిరణ్, ఉడుత సంతోష్, నరేష్, చెన్నారెడ్డి,దేవేందర్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, సిద్దేశ్వర్ , భిక్షపతి, ఉత్సవ విగ్రహ దాత వెంకటేశ్వర్లు, సింగన్న బాలరాజ్, కొండల్‌ముదిరాజ్, సుధాకర్‌గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, వెంకటేష్‌గౌడ్, రంగా శ్రీమాన్, శ్రీశైలం, రాజశేఖర్, ఎల్లస్వామి, నర్రా మహేష్, శ్రీనాథ్‌గుప్తా, పూజారి రాజు, సదాచారి, బ్రహ్మచారి, భక్తులు పెద్ద సంఖ్యలో హజరైనారు.





## ఆరు గ్యారెంటీలకు శ్రీకారం

**▶▶ కాంగ్రెస్ సర్కార్ పేదల పక్షపాతి ▶▶ మాట తప్పని మడుమతిప్పని సీఎం -రేవంత్ రెడ్డి ▶▶ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన టిఆర్ఎస్**

**▶▶ ప్రత్యేక ప్రణాళికతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పునాదులు**

**▶▶ హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రజా ప్రభుత్వం కొలువైన నెలరోజుల్లోనే అభ యహస్తం గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రతి డివిజన్లో కొన సాగు తుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఈ ప్రజా పాలన దరఖాస్తులో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి,చేయూత గ్యారంటీల లబ్ధికొరకు అప్లై చేసుకోవచని అన్నారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల గృహిణికిరూ.2500 ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,చేయూత పథకం కింద నెలకు 4000 రూపాయల పింఛన్ మరియు దివ్యాంగులకు 6000 రూపాయల పింఛన్ కొరకు హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం వార్డ్ కార్యాలయం , అగ్రికల్చర్ కాలనీ, పిండి నారాయణరెడ్డి అనుపమ నగర్ కాలనీలలో జిహెచ్ఎంసి అధికారులచే కేంద్రాలు ఏర్పాటు చేశారని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు దరఖాస్తులను అందించవచ్చు అని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వాళ్ళ ఆస్తుల పైనే ప్రత్యేక శ్రద్ధ చూపించి రాష్ట్రాన్ని గొఅప్పుల కుప్పగా మార్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు వాస్తవాలను గ్రహించారని ,అందుకే ప్రజలు మార్పును కోరుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇప్పటికే ప్రజలకు భరోసా కలిగిందన్నారు.చెప్పుడు మాటల ప్రభుత్వం కాదని ,చేతల ప్రభుత్వమని రాష్ట్ర ప్రజలు గ్రహించారని ఆయన పేర్కొన్నారు. దివాలా తీసిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. పరిపాలన దక్షత కలిగిన సీఎం సుదీర్ఘ అనుభవం గల మంత్రులతో తెలంగాణ రాష్ట్రం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదని శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.

## తొలి డిజైన్ థింకింగ్, ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోను ఆవిష్కరించిన కెఎల్‌హెచ్ క్యాంపస్



హైదరాబాద్, మేజర్ న్యూస్: కెఎల్‌హెచ్ బాచుపల్లి ఇటీవల డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో మొదటి ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ ఎక్స్‌పో సృజనాత్మకత మరియు సమస్య-పరిష్కార పరాక్రమాన్ని ప్రదర్శించింది, 80కి పైగా బృందాలు కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీకి చెందిన బౌరంపేట క్యాంపస్‌లో డిజైన్ థింకింగ్ సూత్రాలతో నిండిన ప్రత్యేకమైన, వినూత్నమైన ప్రాజెక్ట్‌ల శ్రేణిని ప్రదర్శించాయి. కెఎల్‌హెచ్ బాచుపల్లిలో మొదటి సంవత్సరం విద్యార్థి భూమన్నగిరి అమిత్ రెడ్డి తన ప్రాజెక్ట్ ది గార్డియన్ గురించి వివరిస్తూ మా లక్ష్యం 'ది గార్డియన్' యాప్‌ను అభివృద్ధి చేయడం, వినియోగదారులకు వారి వివిధ అప్లికేషన్‌ల ద్వారా చేసే బ్యాక్‌గ్రౌండ్ యాక్టివిటీల గురించి తెలియజేయడంపై దృష్టి పెట్టింది. యాప్ వ్యక్తిగతీకరించిన ఫీడ్‌బ్యాక్ మరియు రిపోర్ట్‌లను అందిస్తుంది,. కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ డా. ఎల్.కోటేశ్వరరావు తో పాటు కన్వీనర్ డా. ఎం. శేషాద్రి ఈ ప్రదర్శన లో పాల్గొనే ప్రతి బృందంతో చురుకుగా నిమగ్నమై, ప్రేరణ, ప్రోత్సాహాన్ని అందించారు. కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ తదుపరి తరం ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి మరియు పెంపొందించటానికి అంకితం చేయబడింది. కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీలో భాగంగా, ఈ క్యాంపస్ కూడా అత్యుత్తమంగా ముందంజలో ఉంది, రాబోయే సంవత్సరాల్లో దాని విద్యార్థులకు లెక్కలేనన్ని విజయాలకు మార్గం సుగమం చేస్తుంది.

## ఒకే వేదికపై దాదాపు 500పైగా రకాల భారతీయ స్వీట్స్‌ను ప్రదర్శించి ఔరా అనిపించారు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరం లోనీ బేగంపేటలోని కలనరీ అకాడమీ ఆఫ్ ఇండియా క్రిస్మస్ వేడుకలను పురష్కారించుకొని భారీ స్థాయిలో స్వీట్స్‌ను తయారు చేసింది. ఇందులో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ, తూర్పు నుంచి పడమర వరకు ఇలా ఒక్కొక్క రాష్ట్రంలో ప్రముఖ్యమైన స్వీట్‌ను ఏర్పాటు చేశారు. ఇండియా డెజర్ట్ పేరుతో ఏర్పాటు స్వీట్స్ వీక్షకకుల నోరూరిస్తున్నాయి. వీటిని తయారు చేసేందుకు స్వీట్ షాపుల, విద్యార్థుల తల్లిదండ్రులు, నిపుణులు ఇలా అందరి సహకారంతో తయారు చేసినట్లు కలనరీ అకాడమీ ఆఫ్ ఇండియా చెఫ్ అక్షయ్ కులకర్ణి తెలిపారు. పూతరేకులు, మోదక్, బుడ్డికే బాల్, పేట, సోన్‌పాప్డి మొదలైన సాంప్రదాయక స్వీట్స్‌ను తయారు చేసినట్లు ఆయన చెప్పారు. 350 మంది విద్యార్థులు, పాకశాస్త్ర నిపుణులు 72 గంటల పాటు శ్రమించి వీటిని తయారు చేసినట్లు పేర్కొన్నారు. వివిధ రకాలైన వాటిని తయారు చేసిన 6 ప్రపంచ రికార్డులు సాధించమని...ఇప్పుడు ఏడో సారి ప్రపంచ రికార్డు ప్రయత్నం చేశామన్నారు. భారతీయ సంప్రదాయ స్వీట్స్‌ను తయారు చేసి....వాటిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సారి ఇలా ప్రయత్నం చేసినట్లు వివరించారు.

## హస్తినాపురం డివిజన్‌లో అభయహస్తం ప్రజా పాలన కార్యక్రమానికి ఏర్పాట్లు సిద్ధం

**కార్పొరేటర్ సుజాత నాయక్**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమం 27నుండి జనవరి 06 వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు,మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఏ ఈ హేము నాయక్, పిండి నారాయణరెడ్డి కాలనీ కమ్యూనిటీ హాల్ జిహెచ్ఎంసి అధికారి శ్రీదేవి,అనుపమ నగర్ కమ్యూనిటీ హాల్ కనకయ్య ,నందనవనం హస్తినాపురం డివిజన్ కార్యాలయం అధికారివిగ్నేశ్వర్ లు దరఖాస్తులు తీసుకోవడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయుచున్నారు కావున ప్రజలు ఒకేసారి కాకుండా ఈ కార్యక్రమం 8 రోజులు నిర్వహిస్తున్నడంతో విడుతల వారీగా వెళ్లి దరఖాస్తులు సమర్పించాలని ఆమె డివిజన్ ప్రజలకు సూచించారు.

## వైవిధ్యంలో అనుబంధం

**-భారతీయ భాషా సమితి చైర్మన్ చాము కృష్ణ శాస్త్రి**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; కాశీ తమిళ సంగమం (కేటీఎస్) 2022 రామేశ్వరం - కాశీల మధ్య పురాతన సంబంధాన్ని మళ్లీ కలిపింది. తమిళనాడు - ఉత్తరప్రదేశ్ మధ్య అనాదిగా ఉన్న బంధాలను పునరుద్ధరించింది. కేటీఎస్ 2023 డిసెంబర్ 17 - 30 వరకు నిర్వహించబడుతుంది. దీనికి సంబంధించిన పలు అంశాలు భారతీయ భాషా సమితి చైర్మన్ చాము కృష్ణ శాస్త్రి ప్రస్తావించారు. ఇది కళలు, వాస్తుశిల్పం, భాషలు, సాహిత్యం, తాత్వికతలు మరియు అభ్యాసాలు, శాస్త్రాలు, సైన్స్, సంప్రదాయం, సాంకేతికత యొక్క సంగమం. కాశీ - తమిళనాడు మధ్య ఉన్న అనుబంధాలు లెక్కలేనన్ని ఉన్నాయి. ఈ రెండింటినీ కలిపే కథలు మహర్షి అగస్త్యుడి నుండి ప్రారంభమవుతాయి. కొన్ని వేల సంవత్సరాల క్రితం ఆయన కాశీ విశ్వ నాథుడి ఆజ్ఞ మేరకు ద్రావిడ దేశానికి వెళ్లి తమిళ వ్యాకరణాన్ని రాశారు. ఇక తాజా అనుసంధానం ఐఐటీ మద్రాస్ ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్ 'విద్యా శక్తి' పథకంతో కాశీ, చుట్టుపక్కల ఉన్న గ్రామీణ, అణగారిని విద్యార్థులకు సైన్స్, గణిత విద్యను అందించడానికి భాగస్వామ్యమైంది. శివకాశి, తెన్‌కాశి, వృద్ధకాశి మొదలైనవాటితో సహా తమిళనాడు అంతటా దాదాపు 450 కాశీ విశ్వనాథర్ ఆలయాలు అనేక సహస్రాబ్దాలుగా కాశీ నుండి ఉద్భవించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక పరంపర కొనసా గింపునకు ప్రేరేపకాలుగా ఉన్నాయి. వైగై నది నుండి గంగా నది వరకు, మధురై మీనాక్షి నుండి కాశీ విశా లాక్షి వరకు, సాంస్కృతిక మరియు నాగరికత వ్యక్తీకరణలలో సహజసిద్ధమైన ఏకత్వం అనంతమైనది మరి యు కాలాతీతమైనది. ఈ కేటీఎస్ 2023 అనేది ఈ ఏకత్వాన్ని అనుభూతి చెందేలా చేస్తుంది.డిసెంబర్ 17న కేటీఎస్ ని ప్రారంభించిన సందర్భంగా గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆత్మీ యతైన్ వివిధతా (వైవిధ్యంలో అనుబంధం) విశిష్టమైనదని, ఇది భారతదేశం వెలుపల మరే ఇతర నాగరి కత లోనూ కనిపించదని అన్నారు. భారతదేశంలోని ఈ రెండు ప్రాంతాలలోని భాషా, తాత్విక, సాంప్రదాయ, నిర్మాణ, కళాత్మక, సాంస్కృతిక మొదలైన వైవిధ్యాలు అసంఖ్యాకమైనవి మరియు అసమానమైనవి. అది భారతదేశపు అనుబంధపు అందం. వైవిధ్యం యొక్క ఈ అందం ఏకత్వం యొక్క బలం ద్వారా మాత్రమే నిలకడగా ఉంటుంది. మరియు అందువల్ల, ఏకత్వం అత్యంత ముఖ్యమైనది. ప్రజల మధ్య ఉన్న అనుబంధమే దేశ ఐక్యతను పెంపొందించే అంశం. దేశం అనే భావన ఇతర దేశాల్లో రాజకీయంగా ఉంటే, భారతదేశంలో అది ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఉందని, అదే మన దేశాన్ని వేల సంవత్సరాల పాటు ఒకటిగా నిలిపిందని ప్రధాని మోదీ అన్నారు. ఒకరినొకరు తెలుసుకోవడం, ఒకరి జీవిత అనుభవాలను మరొకరు పంచుకోవడం అనుబంధాన్ని బలపరుస్తుంది.

## ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃడిసెంబరు,28వ తేదినుంచి జనవరి,6వ తేదివరకు నిర్వహించే అభయహస్తం ఐదు గ్యారంటీల పథకంకు సంబంధించి ప్రజా పాలన కార్యక్రమంను గోషామహల్ నియోజకవర్గంలో దిగ్విజయంగా నిర్వహించేందుకుగాను బుధవారం అబిడ్స్‌లోని బల్దియా సర్కిల్-14 కార్యాలయంలోగల డి ప్యూటీ కమీషనర్ ఛాంబర్‌లో డి.ఎం.సి. బాలయ్య అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్,డి.ఎం.సి. బాలయ్య,నాంపల్లి మండల తహసిల్దార్ ఎం.ప్రేమ్‌కుమార్‌తోపాటు వలువురు కార్పొరేటర్లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్ర మంపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃకార్వాన్ నియోజకవర్గంలో ఈనెల 28వ తేదినుంచి జనవరి,6వ తేదివరకు నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన అభయ హస్తంలో భాగంగా అమలు చేస్తున్న ఐదు గ్యారంటీల పథకంలో అర్హులైన లబ్దిదారులకు ఐదు గ్యారంటీల పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ కోరారు. బుధవారం గోల్కొండ మండల పరిధిలో ఏర్పాటు చేసిన కో-ఆర్డినేటింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్యతోపాటు పలువురు కార్పొరేటర్లు,కార్వాన్ సర్కిల్-డి.ఎం.సి.తోపాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించిన హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ ఆర్.వి. కర్ణన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్రంలో కొవిడ్ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా ఉస్మానియా ఆసుపత్రి కొవిడ్ కేసులను ఏదుర్కొనేందుకు చేపట్టవల్సిన ఏర్పాట్లు,తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి పూర్తిగా తెలుసుకునేందుకుగాను బుధవారం రాష్ట్ర వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్,కమీషనర్ ఆర్.వి. కర్ణన్ ఉస్మానియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ।ప్రత్యేకంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్‌తోకల్సి ఆసుపత్రిలోగల అన్ని వార్డులను,డయాగ్నోస్టిక్ సేవలు,రేడియోలాజీ,ఫార్మసీ,ఆపరేషన్ థియేటర్,పేషంట్ కేర్ సర్వీస్, అత్యవసర సేవలను రోగులకు ఏవిధంగా అందుతున్నాయో, స్వయంగా అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్‌కు ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపట్ల తన సంతోషాన్ని వ్యక్తంచేసి,డా. నాగేందర్‌ను ప్రశంసించారు.

## పంజాగుట్ట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. దుర్గారావును సస్పెండ్ చేసిన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃబేగంపేట్‌లోని ప్రజా భవన్ ఏదురుగానున్న బారికేడ్‌ను అర్ధరాత్రి అతి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన బోధన్ మాజీ ఏమ్మెల్యే షకీల్ కుమారుడు బారికేడ్‌ను ఢీకొట్టిన కేసులో మాజీ ఏమ్మెల్యే షకీల్ ఆమేర్ కొడుకుకు బదులుగా అతని డ్రైవర్‌మీద తప్పుడు కేసును బనాయించినందుకుగాను నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, ఈ కేసును సీరియస్‌గా తీసుకుని,తప్పుడు కేసును నమోదు చేసినందుకుగాను పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ బి. దుర్గారావును సస్పెండ్ చేస్తూ మంగళవారం రాత్రి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన ప్రజలు పాల్గొని ఐదు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃకార్వాన్ నియోజకవర్గంలోని గుడిమల్కాపూర్ డివిజన్‌లోని ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గంకు చెందిన సీనియర్ నాయకులు కురాకుల కృష్ణ,వనజ,ఆకుల చంద్రశేఖర్,రాంకుమార్,దర్శన్,గజ్రే కిషన్,ప్రేమ్‌కిశోర్,గోవర్ధన్‌రెడ్డిలు పాల్గొని ఆరు గ్యారంటీల పథకాల గురించి స్థానిక మహిళలకు తగిన అవగాహన కల్పించారు.ఈనెల 28వ తేదినుంచి జనవరి6వ తేదివరకు నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అర్హులైనవారు పాల్గొని ఆభయహస్తంకు సంబంధించిన పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## గంజాయిని అమ్ముతున్న నిందితుడిని అరెస్టు చేసిన సిసిఎస్ స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃనగర సి.సి.ఎస్. స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్ పోలీసులు టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయిని అమ్ముతున్న రౌడీషీటర్‌ను అరెస్టుచేసి, వారివద్దనుంచి 1.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర సి.సి.ఎస్. డి.సి.పి. తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....టప్పాచబుత్రలోని జీర్రాకు చెందిన ఆటో డ్రైవర్ అబ్దుల్ వాజీద్ (30) తనకు తెలిసిన వారికి అధిక ధరకు అక్రమంగా గంజాయిని అమ్ముతున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, ఈనెల 27వ తేదిన నిందితుడు ధూల్‌పేట్‌లోని సురేందర్ సింగ్,ఆంగూరి బాయినుంచి గంజాయిని కొనుగోలు చేసి,తెలిసిన వారికి అమ్ముతుండగా,వలపన్ని నిందితుడిని అరెస్టుచేసి, అతనివద్దనుంచి 1.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ దాడికేసు ఏ.సి.పి. వేంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ డి. బిక్షపత,పి.సి.లుఉ మహ్మద్ మజహరుద్దీనషాబాజ్‌లు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, మేజర్ న్యూస్ (డిసెంబరు27): మహేశ్వరం మండలం ఆకన్ పల్లి గ్రామంలో బుధ వారం కట్రావత్ కుమార్ నాయక్ నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజలో బుధవారం మాజీ విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలందరికీ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని ఈ సందర్భంగా సబితమ్మ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల ఎంపిపి సునీత అంధ్యానాయక్ , ఆకన్ పల్లి సర్పంచ్, వివిధ గ్రామల సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమితులైన దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కలిసిన నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమితులైన రాష్ట్ర ఖ్టి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాదుద్దిళ్ల శ్రీధర్ బాబుని నర్సారెడ్డి భూపతిరెడ్డి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల అమలుకు వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇదివరకే కొన్ని హామీలు అమలు చేయగా, మిగతా హామీల అమలు, పాలనలో తమదైన మార్క్ చూపించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో తెలంగాణలో ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని నియమించడం చాలా సంతోషకరమని అన్నారు.

## మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్‌ను కలిసిన రికగ్నైజ్‌డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ సభ్యులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ :రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ ను బుధవారం కుత్బుల్లాపూర్ మండలం రికగ్నైజడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా బడ్జెట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతాప్ కు విన్నవించడం జరిగింది. అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్స్ సమస్యలను, ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించడానికి కృాఎషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల రికగ్నైజేడు స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ చైర్మన్ పి.శివయ్య, అధ్యక్షులు ఆర్.వర్రపసాద్, ప్రధాన కార్యదర్శి సిహెచ్, మహేష్ కుమార్, చీఫ్ అడ్వైజర్ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. మల్లేశం, బడ్జెట్ పాఠశాల కరస్పాండెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్

Standard Capital
Markets Limited

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉన్న స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, ఈ జి ఎం ఫలితాలను బి.ఎస్. ఈ ప్రకటించినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమాజిగూడ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బోర్డ్ 10:1 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్‌ను ఆమోదించిన తర్వాత (ఎఫ్.వి రూ. 10 యొక్క 1 ఈక్విటీ షేర్‌ని 10 షేర్‌లుగా 10 షేర్‌లుగా విభజించారని అన్నారు. ప్రతి ఒక్కటి . 1 చొప్పున) మరియు 2:1 నిష్పత్తిలో బోనస్ జారీ (ఎఫ్.వి. అర్. ఈ యొక్క రెండు బోనస్ షేర్. ఎఫ్ వి . 1లో ఉన్న ప్రతి ప్రస్తుత ఈక్విటీ షేరుకు 1), కంపెనీ యొక్క ఫలితాన్ని మార్పిడికి తెలియజేసిందన అన్నారు. స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ అనేది ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్టార్‌లో అగ్రగామిగా ఉందని అన్నారు. ప్రతి క్లయింట్ వ్యక్తిగతీకరించిన, వృాఎత్తిపరమైన సేవలను అందించడానికి కంపెనీ స్థిరంగా కృాఎషి చేస్తుందని అన్నారు. కంపెనీ విభిన్న శ్రేణి వ్యక్తిగత రుణాలను అందిస్తుందని, ఇది పోటీతత్వాన్ని మాత్రమే కాకుండా సౌకర్యవంతమైన రీపేమెంట్ నిబంధనలను కూడా అందిస్తుందని అన్నారు. సత్వర ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా, సులభంగా వ్యాపార వృాఎద్ధిని పెంపొందించడం ద్వారా పోటీలో ముందంజలో ఉండటానికి కంపెనీ ఖాతాదారులకు అధికారం ఇస్తుందని అన్నారు. ఫ్లెక్సీ ఓవర్‌డ్రాఫ్ట్ ఫీచర్ నగదు ప్రవాహ నిర్వహణను సులభతరం చేస్తుందని, అవసరమైన మేరకు నిధులను సులభంగా యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది మరియు సాంప్రదాయ రుణ దరఖాస్తుల సంక్లిష్టతలను తొలగిస్తుందని అన్నారు.

## కాప్రా డివిజన్ నిర్మలానగర్ కాలనీకి 24ఇ 37 నెంబరు బస్సు రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలి



కాప్రా,మేజర్‌న్యూస్ః కాప్రా డివిజన్ నిర్మలానగర్ కాలనీకి 24ఇ 37 నెంబరు బస్సు సేవలను వునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్ డిపో సూపరింటెండెంట్ బాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ నిర్మలా నగర్ కాలనీ కి బస్సు రవాణా సౌకర్యాన్ని, సేవలను వునర్మురించాలని డిమాండ్ చేశారు.నిర్మలా నగర్ కాలనీలో 30 సంవత్సరాలుగా ప్రజలు నివాసం ఉంటున్నారు. ఈ ప్రాంత ప్రజలు నిత్యం ఆర్టీసీ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే గత కొంత కాలంగా కాలనీకి బస్సులను నిలువుదల చేయడం కారణంగా, ఈ ప్రాంత ప్రజలు రవాణా విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ అంశంపై ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సౌకర్యాన్ని వునరుద్ధరించాలని,బస్సు సేవలను ప్రజా వినియోగంలోనికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి , సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, నిర్మలా నగర్ స్థానికులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అపర్ణ 17 డిగ్రీస్ నార్త్ క్లబ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అపర్ణ కన్ స్ట్రక్షన్స్ ఇటీవల 17 డిగ్రీస్ నార్త్ అనే ఎక్సక్లూసివ్ క్లబ్‌ను ఏర్పాటు చేసింది. ప్రతి ఏడాది క్రిస్మస్ పండుగను ప్రపంచమంతా ఎంతో ఘనంగా జరువుకుంటారు. ఈ క్లబ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లైవ్ కన్సర్ట్ తో క్రిస్మస్ వేడుకలకు ఆతిథ్యం ఇవ్వడం ద్వారా నగరంలో హాలిడేస్ సెలబ్రేషన్స్ కు ఒక కొత్త వేదికను క్రియేట్ చేసింది 17 డిగ్రీస్ నార్త్ క్లబ్. ఈ వేడుకల సందర్భంగా 17 డిగ్రీస్ నార్త్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ రామకృూఎష్ణ మాట్లాడుతూ.. ఈ క్లబ్ కేవలం మరో రొటీన్ క్లబ్ కాదని.. కొత్త జీవన విధానానికి నాంది అని తెలిపారు. ఇది అత్యంత ప్రముఖ వ్యక్తులతో జాగ్రత్తగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ అని వివరించారు. ఈ క్లబ్ లో సభ్యుల ఎంపిక ప్రక్రియ జాగ్రత్తగా పరిశీలించి తీసుకుంటారని చెప్పారు. మున్ముందు రోజుల్లో ఈ క్లబ్ ప్రయాణం మరింత అద్భుతంగా ఉంటుందని చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇప్పటికే పలు కార్యక్రమాలకు ప్లాన్ చేసినట్టు వివరించారు. ఆరోగ్య, సాంకేతిక, ఆర్థిక,



హాస్పిటాలిటీ, ఐటీ, రియల్ ఎస్టేట్.. ఇలా ప్రతి రంగంలోని ప్రముఖులు క్లబ్ మెంబర్షిప్ తీసుకున్నారు. రానున్న రోజుల్లో సభ్యులకి బౌలింగ్ అలె, గేమింగ్ అందుబాటులో ఉండబోతుందని, ప్రత్యేక కమ్యూనిటీని స్థాఎప్టించడమే తమ లక్ష్యమని అన్నారు.

## నగర పోలీస్ కమిషనర్ గారు పోకిరిగాళ్ళమీద ఉక్కుపాదం మోపండి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః

ప్రధాన రోడ్లమీద అతిగా ద్విచక్రవాహనాలను రేస్‌చేసి,రోడ్డుగుండా వెళ్ళుతున్న ఇతర వాహనాదారులను,పాదచారులను భయభ్రాంతులకు గురిఅయ్యేవిధంగా ర్యాష్‌గా డ్రైవింగ్ చేస్తున్న పోకిరీగాళ్ళ భరతం పట్టాలంటూ నగర ప్రజలు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డికి విన్నవించుకుంటున్నారు. అసలే నగరంలో గుండెవ్యాధితో బాధప డుతున్నవారు అధికంగానున్న ఈ నగరంలో ఓవైపు డి.జె.ల శబ్ధంతోనే భయభ్రాంతులవుతున్న గుండె వ్యాధిగ్రస్తులు,దీనికితోడు ద్విచక్రవాహనాలమీద వెళ్ళేవారు,పాదచారులకు రోడ్లమీద కావాలనే అతిగా ద్విచక్రవాహనాలను ర్యాష్‌గా డ్రైవింగ్ చేస్తూ తీవ్ర శబ్దాన్ని సృష్టించడంతో, ఈ శబ్దం భయంవల్ల రోడ్లమీద డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్రవాహ నాదారులు, పాదచారులు తీవ్ర భయాందోళనకు గురిఅవుతున్నారు. ఇలాంటి వాటికి పాల్పడేవారిలో అధికంగా పోకిరీగాళ్లే, ఈ వేషం వేసుకుని,రోడ్లమీద కావాలనే అధిక శబ్దంతో డ్రైవింగ్ చేస్తూ ఇతరులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అతివేగంతో వాహనాలను రోడ్లమీద అటు ఇటు తిప్పుతూ ఇతరులను ఇబ్బందుల పాలుచేస్తున్నారు. నగర మంతటా సి.సి. కెమెరాలు ఉన్నప్పటికి, నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లమీద అతివేగంగా ద్విచక్రవాహనాలను నడుపుతూ రోడ్లమీద న్యూసెన్స్ సృష్టిస్తున్న వారిని పసిగట్టి,వాహనాదారుడి చిరునామాను సేకరించి,వాటిని సీజ్ చేయడమేగాక,ఆలాంటి పోకిరీగాళ్ళమీద క్రిమినల్ కేసులు నమోదుచేస్తే తిరిగి ఇలాంటి వాటికి పాల్పడకుండ ఉండేందుకు తగిన వీలు కలుగుతుంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌మీద చూపుతున్న శ్రద్ధ,రోడ్లమీద న్యూసెన్స్ సృష్టిస్తున్న పోకిరిగాళ్ళమీద పూర్తి దృష్టిని ఏందుకు కేంద్రీకరించడంలేదంటూ నగరవాసులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ గారిని ప్రశ్నిస్తున్నారు. నగర పోలీస్ కమీషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కొత్తకోట శ్రీనివాసరెడ్డి విధి నిర్వహణలో చాలా కఠినంగా వ్యవహారించే పోలీసు ఉన్నతాధికారిగా ఎంతో పేరు తెచ్చుకున్న ఘనత ఆయనకే దక్కింది. నగర శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండ ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్‌గా కొత్తకోట శ్రీనివాసరెడ్డికి తగిన అవకాశం కల్పించినట్లు నగరవాసుల్లో హాట్ టాపిక్‌గా మారింది. అందుకే నగరవాసులుసైతం నూతన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి గారిమీద ఎంతో నమ్మకం ఉంచుకుంటున్నారు. రోడ్లమీద ద్విచక్రవాహనాలమీద న్యూసెన్స్ సృష్టిస్తున్న పోకిరీగాళ్ళమీద, నూతన పోలీస్ కమీషనర్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి వారిమీద ఉక్కుపాదం మోపుతారనే గొప్ప ఆశతో నగరవాసులు ఏదురుచూస్తున్నారు. నూతన సంవత్సరం వేడుకలుసైతం మరో మూడు రోజులే ఉన్నాయి. నూతన సంవత్సరం పేరిట పోకిరీలు మరింత రెచ్చిపోయే అవకాశం ఉంది. ఈ విషయంలో నగర పోలీస్ కమీషనర్‌గారు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తారని ఆశిద్ధాం.!

## ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయం 5వ వార్షికోత్సవం



కాప్రా,మేజర్‌న్యూస్ః కాప్రా సాయిరాం నగర్ కాలనీలో సాయి మల అయ్యప్ప స్వామి దేవాలయం 5వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయము ఐదు గంటలకు గణపతి హోమము గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వాములకు అభిషేకములు అయ్యప్ప స్వామికి కోటి తులసి అర్చన అభిషేకము చేసిన తదుపరి మహా పడివూజ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేలమంది అయ్యప్ప స్వాములు భక్తులు హరిహర భక్త బృాఎందం భజన నర్సింహారెడ్డి అశోకులు చుట్టుపక్క ప్రాంతం భజనతో మారుమవడం జరిగింది కొమ్ము రవి అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ హరినాథ్ రెడ్డి, జాయింట్ కే ఏ ఎన్ ప్రసాద్, నిరంజన్ కమిటీ సభ్యులు వూజలో పాల్గొన్నారు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గారు మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు గారు ముప్పు శ్రీనివాస్ రెడ్డి గారు, గురు స్వాములు ఆసి రెడ్డి,పాపిరెడ్డి,నాగేందర్,బైరి నవీన్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బంక వెంకటేష్,రమేష్ నాయక్, శ్రీను, వెంకట్ రెడ్డి, కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.



నేటి నుండి జనవరి 6 వరకు నిర్వహించబోయే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కాలనీల వారీగా ఏర్పాటు చేసిన కార్యాలయాలను బుధవారం సందర్శించి ముందస్తు ఏర్పాట్లను అధికారులతో కలిసి మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాప్రా,మేజర్‌న్యూస్ః

## ఎన్జీఓస్ కాలనీలో ఆకట్టుకున్న సంక్షేప రామాయణం ప్రవచన సప్తాహం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారి సహకారంతో వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రవచన సప్తాహం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం 3వ రోజు వద్దిరాజు జనార్ధన్‌రావుచే నిర్వహించిన సంక్షేప రామాయణం ఆహుతులను ఆలరించింది. కార్యక్రమంలో వేద ప్రచారకులు, హిందూ ధర్మ ప్రచారకులు, సుగ్గున శ్రీ రాములు, సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తదితర భక్తులు పాల్గొని ప్రవచన కర్త వద్దిరాజు జనార్ధనరావును సత్కరించారు.

## ప్రజా పాలనకు సర్వం సిద్ధం.. ప్రజల సద్వినియోగ పరుచుకోవాలి

### -చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం పరుచుకోవాలని కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపి రెడ్డి నగర్ సంక్షేమ సంఘం కంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఓ సమావేశంలో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లోని వార్డుల్లో గ్రామ/డివిజన్/వార్డు సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృాఎహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించినని తెలిపారు. తహసీల్దార్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో రెండు బృాఎందాలను అందుబాటులో ఉంటారని అన్నారు. అదేవిధంగా కూకట్ పల్లి పార్ట్ 1 డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తీ దవాఖాన, ఆస్బెస్టాస్ కాలనీ మహిళ మండలి ఆఫీస్ కేంద్రాల్లో రేపటి నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించనునట్టు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.



హస్తినావురం డివిజన్ పరిధిలోని హరిహర క్షేత్రం శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన మహా పడివూజ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పాల్గొని స్వామివారి చల్లని దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్

## యాఖుత్‌పురలో మినీ బస్సులు నడపండి

హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాఖుత్ వుర నియోజకవర్గంలో బస్తీలల నుండి వివిధ ప్రాంతాలకు మినీ బస్సులు నడపాలని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ ఆర్ టీ సి, ఎండీ సజ్జనార్ కు వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. యాఖుత్ వుర నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బస్సులు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని వురస్కరించుకుని బుధవారం కాప్రా టౌన్ వికలాంగుల సమాఖ్య కి 5000 రూపాయలు అంకాలప్ప నర్సింహకు కమలానగర్ స్ఫూర్తి సభ్యులు పజ్జూరి పావని రెడ్డి , వంజరి ప్రవీన్ చేతుల మీదుగ ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరిగింది. కాప్రా,మేజర్‌న్యూస్ః

23

# ఆధ్యాత్మిక చింతనతోనే సామాజిక శాంతి

## ఆలయాల అభివృద్ధికి నావంతు కృషి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్‌న్యూస్‌ఃఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి విషయంలో సానుకూల దృక్పథం బలపడుతుందని, దీనికి కేంద్రాలైన ఆలయాలను అభివృఎద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మౌలాలి కృష్ణానగర్‌లో గల శ్రీరంగగిరి రంగనాథ స్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ఆయన ఆలయ నిత్య కైంకర్యంలో పాల్గొన్నారు. ఆలయఫౌండర్ చైర్మన్ డా. ధనుంజయ ఆత్మీయ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికైన లక్ష్మారెడ్డి ఆలయ సందర్శనకు వచ్చారు. ఈ సందర్భంగా డా. ధనుంజయ ఆలయ కమిటీ తరవున చేసిన సన్మానానికి స్పందిస్తూ శ్రీరంగగిరిపై వెలసిన ఈ ఆలయంతో తమ కుటుంబానికి ఎంతో అవినాభావ సంబంధం వుందని తెలిపారు. తన సోదరుడు శ్రీ బండారి రాజిరెడ్డి చొరవ వల్లనే ఈ ఆలయానికి సంబంధించి ధనుంజయ ఆలోచన సాకారమైందని, తన నియోజకవర్గపరిధిలోని ఈ ఆలయాన్ని ఓ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా రూపొందించేందుకు ఎలాంటి సహకారాన్నైనా అందిస్తామని హామీ ఇచ్చారు. ఆధ్యాత్మిక చైతన్యంతోనే సమాజంలో శాంతిసామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. అందుకే ఆలయాల అభివృఎద్ధిపై ప్రత్యేక దృఎష్టి సారిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి, ఆ హోదాలో తొలిసారి ఆలయాన్ని సందర్శించిన లక్ష్మారెడ్డి ని ఆలయ సంప్రదాయ మర్యాదలతో స్వాగతించి, పండితులు వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులు ఎందరో పాల్గొన్నారు.ఆలయంలో మంటపం విస్తరణ, శాశ్వత గోశాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన లక్ష్మారెడ్డికి డా. ధనుంజయ కృఎతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్లు ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి,చేతన మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకుడు జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరి సమిష్టి కృషి వల్లే ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ విజయం

## ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్‌కు తిరుగులేదు

## కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజయం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు, అభిమానులకు బుధవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జి.ఎస్.ఆర్‌గార్డెన్స్‌లో కృతజ్ఞత సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.నియోజకవర్గం అభివృద్ధేతన లక్ష్యం అన్నారు. తన విజయం కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, అభిమానులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు యెగ్గె మల్లేశం, దయానంద్‌గుప్తా, ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ముద్దగౌని రామ్మో హన్‌గౌడ్, నియోజకవర్గం మాజీ కార్పోరేటర్లు, పార్టీ నాయకులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని పరిపాలిస్తుంది..

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు : జగదీశ్వర్ గౌడ్





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే 6పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని ,పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు నేడు నుంచి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకుంటున్నారని. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ప్రతి కార్యకర్త ప్రతి వ్యక్తికి సహకరించాలని మీమీ బస్తి,కాలనీ,ఏరియాలోని ప్రజలకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండి అప్లికేషన్స్ కోసం అన్ని విధాలుగా సహకరించాలని ప్రతి ఒక్కరు ఆయా కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జెరిపేటి జైపాల్,రఘునందన్ రెడ్డి ,గఫుర్,సాంబశివరావు,నాగేశ్వరరావు, ఏకాంత్ గౌడ్,శ్రీకాంత్,సయ్యద్ తహెర్ హుస్సేన్,అక్బర్,వేరేశం గౌడ్,శేఖర్ ముదురాజ్,కోటేష్,ఏకే బాలరాజు,డివిజన్ అధ్యక్షులు మహిపల్ యాదవ్,సురేష్ నాయక్,భారత్ గౌడ్,షేక్ అలీ,మరేళ్ల శ్రీనివాస్,బాష్పక యాదగిరి,జంజీర్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి.పూజిత జగదీశ్వర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి,కల్పన ఏకాంత్ గౌడ్,శిరీష, లక్ష్మీ,శశిరేఖ,సీతమ్మ,తన్విర్, పార్వతి,ప్రమీల,మంజుల,ప్రవీణ ,నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసిన నాయకులు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో ఆర్కే పురం డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎంపీ ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు నియోజకవర్గంలోని పనులను దశలవారీగా పూర్తి చేస్తానని తెలిపారు. వారంలో మూడు రోజులు కార్యకర్తల ఇంటి వద్ద కెళ్ళి కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుంటానని తెలిపారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, లింగ స్వామి గౌడ్, కొండ్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, జాహిద్, జగన్, భాలు శ్రీ, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, వాజిద్ పటేల్, రమేష్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికాంలోకి రావడానికి తమ వంతు కృషి చేశాం : తెలంగాణ ప్రజా వేదిక



సోమాజిగూడ / మేజర్ న్యూస్.: ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తాము పని చేశామని, పార్టీ అధికారంలోకి రావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలంగాణ ప్రజా వేదిక అధ్యక్షుడు బండి సదానందం అన్నారు. బుధవారం ఆయన రాజ్యసభ సభ్యుడు, సీడబ్ల్యూసీ సభ్యుడు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆఫీస్ ఇంచార్జి సయ్యద్ నసీర్ హుస్సేన్ ను కలిసి తనకు తెలంగాణ పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మెన్ గా అవకాశం కల్పించాలని వినతి పత్రం అందించారు. పర్యాటక శాఖతో పాటు ఇతర ప్రజా సేవ చేసే కార్పొరేషన్లు ఎన్నో ఉన్నాయని అందులోనైన అవకాశం కల్పించాలని కోరారు. ఇటీవల తెలంగాణ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా వేదిక తరువున తనతోపాటు నేతలంతా అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్ల తర్వాత తెలంగాణలో అసలైన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని వెల్లడించారు. ఈసారి తమకు కార్పొరేషన్లలో చైర్మన్ గా అవకాశం కల్పించడం ద్వారా తెలంగాణ ప్రజా వేదికకు న్యాయం చేసిన వారు అవుతారని అన్నారు. ఇందుకు నాసీర్ హుస్సేన్ సానుకూలంగా స్పందించారని తన విజ్ఞప్తిని స్వీకరించాలని తనకు చైర్మన్ గా అవకాశం కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారన్నారు.

## క్రిస్మస్ సంబురాల్లో మాగంటి గోపీనాథ్

### - కానుకల పంపిణీ , శుభాకాంక్షలు

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలో క్రిస్మస్ వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. కార్మికనగర్‌లోని లుథరన్ చర్చ్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ముఖ్యఅతిధిగా పాల్గొని క్రిస్టియన్ సోదరసోదరీమణులకు కానుకలు అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.